జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

నిజామాబాద్ | శనివారం 26 సెప్టెంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 241 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన గ్రంథాలయం

## టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)**

ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేలా నూతన గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాద్ నగరంలో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవనానికి టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మేయర్ ఉమారాణి, డీసీసీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రాజారెడ్డి, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువతకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయంలో ఆధునిక సౌకర్యాలు, నాణ్యమైన పుస్తకాలు, డిజిటల్ వనరులు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పుస్తక పఠనం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో అవసరమని ఆయన అన్నారు. పుస్తకాలు జ్ఞానాన్ని పెంపొందించడంతో పాటు ఆలోచనా విధానాన్ని, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతాయని తెలిపారు. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో ప్రపంచం అరచేతిలోకి వచ్చిందని, వీరబ్రహ్మేంద్ర స్వామి చెప్పిన విషయాలు నేటి పరిస్థితుల్లో మరింత ప్రాసంగికంగా కనిపిస్తున్నాయని అన్నారు. సోషల్ మీడియా ప్రభావం యువతపై పెరుగుతున్న నేపథ్యంలో దాని - మిగతా2లో



# బై.. బై.. గణేషా..!

## భక్తిశ్రద్ధల మధ్య ఎల్లారెడ్డిలో ఘనంగా గణేష్ నిమజ్జనం

## నిమజ్జనానికి పర్యవేక్షించిన ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్

## ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు

## అంగరంగ వైభవంగా గణేష్ శోభాయాత్ర



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -25(ప్రజా జ్యోతి )**

పదకొండు రోజులపాటు భక్తి పూరకంగా అందుకున్న గణనాథుడికి ఎల్లారెడ్డి మున్సిపాలిటీతో పాటు గ్రామలలో భక్తులు ఘనంగా వీడ్కోలు పలికారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భాగంగా శుక్రవారం పట్టణంలో భారీ గణేష్ నిమజ్జన శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొనడంతో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ గణేష్ మండపాల నుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై విగ్రహాలను శోభాయాత్రగా తరలించారు. - మిగతా2లో

# అభివృద్ధిని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు

## వారంలో పనులు ప్రారంభించకుంటే అధికారుల కార్యాలయాల ముట్టడి

## బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్‌రెడ్డి



**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి సెప్టెంబర్ 24:**

అభివృద్ధి పనులను అడ్డుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పానుగంటి సతీష్‌రెడ్డి హెచ్చరించారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్లు, హై లెవల్ వంతెన నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. సుద్దపల్లి బ్లాక్‌స్పాట్ వద్ద గతంలో పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయారని సతీష్‌రెడ్డి తెలిపారు. ఈ సమస్యపై బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో ఆందోళన నిర్వహించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సుమారు రూ.38 కోట్ల నిధులను వంతెన నిర్మాణానికి మంజూరు చేసిందని పేర్కొన్నారు. అయితే స్థానిక కాంగ్రెస్ నాయకులు జాతీయ రహదారి పనులకు సంబంధించిన కాంట్రాక్టర్లను బెదిరిస్తూ పనులు జరగకుండా అడ్డుకుంటున్నారని సతీష్‌రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అనుచరులమంటూ కొందరు మొరం, ఇసుక పనులు - మిగతా2లో

# మలుపే ముప్పుగా దగ్గి వద్ద ప్రమాదాలకు నిలయం

## ఎన్ హెచ్ - 44 వేగంగా దూసుకొచ్చే వాహనాలు

## ఆకస్మిక ఎంట్రీ- ఎగ్జిట్‌లతో పెరుగుతున్న ప్రమాద భయం

## అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న స్థానికులు



**సదాశివనగర్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)** జాతీయ రహదారి కాశ్మీర్ టు కన్యాకుమారి -- 44 పై ప్రమాదకరమైన మలుపులు వాహనదారులకు ముప్పుగా మారుతున్నాయి. సాధాశివనగర్ మండలం దగ్గి గ్రామ సమీపంలోని ప్రమాదకరమైన మలుపు వద్ద తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటుండటంతో వాహనదారులు, స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ప్రాంతంలో హైవేపై వాహనాలు గంటకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంటాయి. అయితే ప్రమాదకరమైన మలుపు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు ముందుగానే కనిపించకపోవడం సమస్యగా మారింది. దీనికి తోడు హైవే పక్కన ఉన్న హోటళ్లు, ధాబాలు, వాణిజ్య సముదాయాల్లోకి వెళ్లేందుకు వాహనాలు ఒక్కసారిగా మలుపు తిప్పడం, ప్రవేశించడం -- నిష్క్రమించడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోంది. - మిగతా2లో

# గూడెంలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ

## రైతులందరూ తప్పనిసరిగా వివరాలు నమోదు చేసుకోవాలి

## డిజిటల్ క్రాప్ సర్వేను పరిశీలించిన ఏఈఓ ప్రతిమ

**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ కొనసాగుతున్నట్లు ఏఈఓ ప్రతిమ తెలిపారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు సంబంధించిన వివరాలను ఫార్మర్ రిజిస్టర్ యాప్‌లో నమోదు చేసే ప్రక్రియను నిర్వహించారు. రైతుల భూములు, సాగు వివరాలు తదితర సమాచారాన్ని నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ వ్యవసాయ - మిగతా2లో



# స్నేహ సొసైటీలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలు

## ముఖ్య అతిథిలుగా హాజరైన నగర మేయర్ ఉమారాణి, నుడా చైర్మన్ కేశవేణు







**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** అంధ,మానసిక దివ్యంగా విద్యార్థులకు నేనున్నానంటూ మనోధైర్యం కల్పిస్తూ వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తున్న స్నేహ సొసైటీ దివ్యంగ పాఠశాల కార్యదర్శి సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి , సిబ్బందిని పండిత్ ధిన్ దయాళ్ పుట్టిన రోజు వేడుకల్లో నిజామాబాద్ నగర మేయర్ ఉమారాణి , నుడా చైర్మన్ కేశవేణు లు అభినందించారు. తమ వంతు బాధ్యతగా మానసిక దివ్యంగ విద్యార్థుల ఉన్నతి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని వారు చెప్పారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యంగుల పాఠశాల ఆవరణలో పండిత్ దీన్ దయాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ ఉమారాణి, నుడా చైర్మన్ కేశవేణు హాజరై పండిత్ దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముందుగా స్నేహ సొసైటీ ఏర్పాటు ఏ విధంగా జరిగింది.. ఇప్పటి వరకు ఎంత మంది దివ్యంగ విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు, వారి ఆరోగ్య పరిస్థితులను ప్రతి విషయాన్ని స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి క్లుప్తంగా ముఖ్య అతిథులకు,పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బందికి వివరించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ స్నేహ సొసైటీని 1995 లో నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసి నిర్వహించడం మేము చూడడం జరుగుతుందన్నారు. అయితే నాటి నుండి నేటి వరకు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఎంతోమంది దివ్యాంగ విద్యార్థుల ఉన్నతి కోసం పాటుపడడం జరగడం స్నేహ సొసైటీ వ్యవస్థాపకులు ఎస్. సిద్ధయ్య, జ్యోతి దంపతులకే దక్కిందన్నా రు. అలాగే అంధ, మానసిక, దివ్యంగ విద్యార్థుల్లో మానసిక ధైర్యం నింపుతూ నేనున్నానంటూ అక్కున్న చేర్చుకొని వారి భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేస్తు బంగారు బాటాలు వేస్తూ కృషి చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు.. ఇప్పటివరకు ఎంతోమంది దివ్యాంగ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి పాఠశాలతో పాటు జిల్లాను గర్వించదగ్గ స్థాయిలో ఉంచారని కొనియాడారు. ముందే పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఈ కార్యక్రమానికి రావడం పట్ల దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు తిలకించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు.. దివ్యంగా విద్యార్థులు అయినప్పటికీ కూడా వారు పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గురించి లూయీ బ్రెయిలీ ద్వారా నేర్చుకున్న వారి జీవిత చరిత్రను , ఇతర విషయాలను క్లుప్తంగా వివరించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. కంటిచూపు లేనప్పటికీ స్పర్శ ద్వారా చదువుతోపాటు సాంస్కృతిక నృత్యాలు, పాటలు , యోగ చేయడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు.. ఇంతగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న స్నేహ సొసైటీ నిర్వాహకులు, ఉపాధ్యాయ సిబ్బందిని ప్రతి ఒక్కరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సైతం ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులను శాలువాలు, జ్ఞాపికాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్ సిద్దయ్య, అందుల ప్రత్యేక పాఠశాల పాఠశాలల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ గణేష్ విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అప్రమత్తంగా ఉండాలి

### ఊమ్మెడ బ్రిడ్జి వద్ద బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** గణేష్ నిమజ్జనం సందర్భంగా నందిపేట్ మండలం ఊమ్మెడ బ్రిడ్జి వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బందోబస్తు ఏర్పాట్లను సీపీ సాయి చైతన్య పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గోదావరి నదిలో గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పరిశీలించారు. ముఖ్యంగా భారీ గణేష్ విగ్రహాలను గోదావరి నీటిలో నిమజ్జనం చేసే సమయంలో నిర్వాహకులు , భక్తులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సీపీ సూచించారు. భారీ విగ్రహాల నిమజ్జనం సమయంలో ఎవరూ ప్రమాదకరంగా నీటిలోకి వెళ్లకుండా చూడాలని , పోలీస్ సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతంలో భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు , సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలు , ట్రాఫిక్ నియంత్రణ , పార్కింగ్, ప్రజల భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి , ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు సూచించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా పోలీస్ శాఖకు ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు సహకరించాలని సీపీ కోరారు. ఈ సందర్భంలో భారీ వినాయకుల నిమజ్జనం కోసం భారీ క్రేన్లను ఏర్పాటు చేశారు. సీపీ వెంట అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్. శుభం ప్రకాష్ , సిటిసి ఎసిపి రాజశేఖర్ , ఆర్మూర్ రూరల్ సీఐ జాన్ రెడ్డి , నందిపేట్ ఎస్సై వినయ్ పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ శోభయాత్ర

**రథయాత్రను జండాఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్ పాల్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్**

**కాంగ్రెస్, బీజేపీ ల మధ్య తోపులాట**





**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి) :** నిజామాబాద్ సార్వజనిక్ గ ణేష్ మండలి శోభాయాత్ర శుక్రవారం మధ్యాహ్నం అట్టహాసంగా ప్రారంభమైంది. నిజామాబాద్ గణేష్ శోభాయాత్ర ఘనంగా ప్రారంభమైంది. జండా ఉపేందుకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు పోటీపడ్డారు. నిజామాబాద్ నగరంలోని పగడాల దుబ్బ లో ప్రతిష్ఠించిన గణపతి నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాతసంప్రదాయ బద్ధంగా కర్షకులే హలదారులై, ఎడ్ల జత నిర్వహించే శోభాయాత్ర( వాహనం) తోపులాట మధ్య ప్రారంభమైంది. గణేష్ నిమజ్జనం సార్వజనిక్ గణేష్ మండలి ఉత్సవ కమిటీ తో కలిసి ప్రజా ప్రతినిధులు ప్రారంభించాల్సి ఉంది జండా ఊపి ప్రారంభించేందుకు పోటా పోటీ నెలకొంది. వినాయక పూజసందర్భంగా నిర్వహించే చివరి ఘట్టం శోభాయాత్రలో అధిపత్యం కోసం పోటీ పడ్డారు. అధికారికంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభించాల్సిన శోభాయాత్ర జండా కోసం రెండు పార్టీనాయకుల మధ్య తోపులాట జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ,నగర మేయర్ ఉమారాణి, ఎమ్మెల్సీ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లు జండా ఊపడంతో ప్రారంభమైంది. ముందుగా భాలగంగాధర్ తిలక్ విగ్రహానికి నిర్వహకులు పూలమాలలు వేసివినాయక చవితి ఉత్సవాల రుపకర్తను గుర్తు చేసుకున్నారు...సాంప్రదాయ బద్ధంగా... ఎడ్ల జతలతోశోభాయాత్ర ఇందూర్ నగరంలో సాగే గణేష్ నిమజ్జన శోభయాత్రసంప్రదాయాలు కొనసాగిస్తూ నగరంలోని పురవీధుల గుండా సాగి చివరకు గణపతి భావివద్ధ సార్వజనిక్ గణేష్ మండలి గణేష్ ప్రతిమను నిమజ్జనంతో ఈ వేడుకలు ముగియనున్నాయి. ఈ వేడుకల్లో ఆర్ఎస్ఎస్ వారు పద సంచలనం, కోలాటం తో భక్తి శ్రద్ధలతో సాగుతోంది. అర్ధరాత్రి వరకు జరిగే శోభాయాత్రలో 5 అడుగుల గణేష్ ల ప్రతిమలను బావిలో నిమజ్జనం అనుమతించారు. నగరంలోని గోల్ హనుమాన్ వద్ధ ఇందూర్ సంస్కార భారతి వారు నిమజ్జన ప్రతిమలకు స్వాగతం పలుకుతున్నారు. నగరంలో నిమజ్జనం సందర్భంగా పోలీసు శాఖ భారీ బందోబస్తు చేపట్టింది. నగరంలోని గాంధీచౌక్ లో ఇతర స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలోప్రసాధం, పండ్లు, నీళ్లు పంపిణి చేపట్టారు. గణేష్ నిమజ్జనోత్సవాన్ని ఆనందోత్సాహాల నడుమ, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ భుజంగరావు కోరారు. శోభాయాత్రకు ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. వినాయక విగ్రహాలను విసర్జనం చేసే యంచ, ఉమ్మెడతో పాటు అన్ని మండల కేంద్రాలలో అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందన్నారు. నిమజ్జోనోత్సవం సాఫీగా సాగేలా పర్యవేక్షించేందుకు సెక్టోరల్ అధికారులను నియమించామని తెలిపారు. నిమజ్జన ప్రదేశాల వద్ద ఎలాంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశామని, సరిపడా సంఖ్యలో క్రేన్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేస్తున్నాయని, బారికేడ్లు, విద్యుత్ దీపాలు వంటి వసతులు నెలకొల్పామన్నారు. కాగా, శోభాయాత్ర సందర్భంగా సుమారు రెండు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. అదనపు కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు ఉన్నారు

# సేవా స్ఫూర్తితో గణనాథుని నిమజ్జనంలో పార్టీ తండా యువకులు





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) సెప్టెంబర్. 25** ఇందల్వాయి: మండలంలోని పార్టీ తండా గ్రామపంచాయతీ పరిధిలో 11 రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న గణనాథుడిని పార్టీ తండా యువకు లు ఘనంగా నిమజ్జనం చేశారు. గణేష్ ఉత్సవాల ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు యువకులు సేవా స్ఫూర్తితో కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తులకు సహకరించారు. గణనాథుని పూజా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న యువకులు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిమజ్జన కార్యక్రమంలో కూడా యువకులు సమన్వయంతో వ్యవహరిస్తూ గణనాథుడిని భక్తిశ్రద్ధలతో చెరువు వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల పాడిపంటలు సమృద్ధిగా పండాలని, పిల్లాపాపలతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించారు. అనంతరం భక్తుల జయజయధ్వానాల మధ్య గణనాథుడిని చెరువులో నిమజ్జనం చేశారు. పార్టీ తండా యువకుల సేవా స్ఫూర్తిని గ్రామస్తులు అభినందించారు.

# ప్రశాంతంగా ముగిసిన గణేష్ నిమజ్జనం



**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 25** ముప్కాల్ మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిశాయని ఎస్ఐ కిరణ్ పాల్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామపంచాయతీ, పోలీస్ శాఖ సమన్వయంతో నిమజ్జన కార్యక్రమానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన 60 గణేష్ విగ్రహాలను నిర్ణీత ప్రదేశంలో భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గ్రామ ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసులకు సహకరించడంతో నిమజ్జన కార్యక్రమం సజావుగా పూర్తయిందని ఎస్ఐ కిరణ్ పాల్ తెలిపారు. గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామపంచాయతీ, పోలీస్ శాఖ మరియు ప్రజల సమన్వయంతో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

# ముప్కాల్ శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో ఘనంగా సంపూర్ణ వందేమాతరం సామూహిక గీతాలాపన





**ముప్కాల్, ప్రజాజోతి సెప్టెంబర్ 25** ముప్కాల్ మండల కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యాభారతి అఖిల భారతీయ శిక్షాసంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నమామి భారతం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ముప్కాల్ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సంపూర్ణ వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు ఒకే సమయం, ఒకే స్వరం, ఒకే లయతో సంపూర్ణ వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశభక్తి భావాన్ని పెంపొందించడంతో పాటు జాతీయ సమైక్యతను చాటిచెప్పడం, భారతీయుల్లో దేశభక్తి స్ఫూర్తిని మరింతగా జాగృతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. వందేమాతరం గీతాన్ని ఆలపిస్తున్న సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు దేశభక్తి భావంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు, పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్య బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బట్టాపూర్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం



**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** మండలంలోని బట్టాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ రక్షిత, సర్పంచ్ భూసనవేణి ప్రవీణ్ యాదవ్, ఉప సర్పంచ్ మూడ్ దయానంద్ ఆధ్వర్యంలో ఈ శిబిరం జరిగింది. శిబిరంలో సుమారు 60 మందికి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు రక్త పరీక్షలు, డెంగ్యూ, మలేరియా పరీక్షలు చేశారు. పరీక్షల్లో ఎక్కువ మందికి సాధారణ జ్వరం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. జ్వరం, దగ్గు, జలుబుతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. మరిన్ని వైద్య పరీక్షలు అవసరమైన వారు మండల కేంద్రంలోని ఏర్గట్ల ప్రభుత్వ దవాఖానకు రావాలని మండల వైద్యాధికారి డాక్టర్ రక్షిత సూచించారు. ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ వెంకటరమణ, పీహెచ్ఎన్ ఇందిరా, హెల్త్ అసిస్టెంట్ సీహెచ్ పందరి, జి. మోహన్ ఎంఎల్‌హెచ్‌పీ, శివ శరణ్య, ఏఎన్ఎంలు రాజహంస, మహేశ్వరి, ఆశా వర్కర్ శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి వనిత, కారోబార్ కొండ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మైత్రి యువజన సంఘానికి సర్పంచ్ చేయూత

**60 వేల సొంత ఖర్చుతో వినాయక మండల పానికి రేకుల ఏర్పాటు**





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి) సెప్టెంబర్. 25** ఇందల్వాయి మండల కేంద్రంలోని గన్నారం గ్రామంలో మైత్రి యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాలకు గ్రామ సర్పంచ్ సుజాత శ్రీనివాస్ చేయూత అందించారు. వినాయకుడిని ప్రతిష్టించే కచేరి వద్ద రేకులు పాడైపోవడంతో ఉత్సాహాలకు ఇబ్బంది కలగకుండా సర్పంచ్ సుజాత శ్రీనివాస్ తన సొంత ఖర్చులతో సుమారు 60 వేల దేహంతో కొత్త రేకులను ఏర్పాటు చేయించారు. యువజన సంఘం సభ్యులు కోరిన వెంటనే స్పందించి వినాయక ఉత్సవాలకు అవసరమైన సౌకర్యాన్ని సమకూర్చిన సర్పంచ్ కు మైత్రి యువజన సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంఘ సభ్యులందరూ కలిసి సర్పంచ్ సుజాత శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైత్రి యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో జరిగే ఆధ్యాత్మిక సామాజిక కార్యక్రమాలకు సర్పంచ్ ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తున్నారని కొనియాడారు ప్రజా కార్యక్రమాల కోసం సొంత ఖర్చులతో సహకరించడం అభినందనీయమని సుజాత శ్రీనివాస్ కు విశాల హృదయం ఉందని అన్నారు భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధికి యువతకు సంబంధించిన కార్యక్రమాలకు ఇదే విధంగా సహకారం అందించాలని వారు కోరారు

# అభివృద్ధిని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు

-మొదటిపేజీ తరువాయి

తామే చేస్తామని, ఇతరులకు అనుమతులు ఇవ్వవద్దని కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. తహసీల్దార్ కార్యాలయంలో అనుమతుల విషయంలోనూ అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని సతీష్‌రెడ్డి కోరారు. సుద్దపల్లి, యానంపల్లి, సుద్దులం, మైలారం, రామడుగు, దుబ్బాక, మెంట్రాస్‌పల్లి, సాంపల్లి తదితర గ్రామాల ప్రజలు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్న వారిని నిలదీసే రోజు వస్తుందని ఆయన హెచ్చరించారు. వారం రోజుల్లో పనులు ప్రారంభించకపోతే ఎంఆర్ఓ, ఆర్డీఓ కార్యాలయాల ముట్టడి చేపడతామని సతీష్‌రెడ్డి స్పష్టం చేశారు. సుద్దపల్లి బ్లాక్‌స్పాట్ వద్ద హై లెవల్ బ్రిడ్జి, రెండు సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బోధన్ శివాలయంలో ఉన్నా వినాయకునికి అంగరంగ వైభవంగా ఈ శోభ యాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ పద్మశారత్ రెడ్డి.





**ప్రజా జ్యోతి బోధన్, సెప్టెంబర్ 25:** బోధన్ పట్టణంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం గణనాథుల నిమజ్జన శోభాయాత్రను అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. బోధన్ పట్టణంలోని శ్రీ చక్రేశ్వర శివాలయం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక ఉత్సాహంతో,బాజాభాజంత్రీ, కోలాటల మధ్య కొనసాగింది. శోభాయాత్రలో భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని "గణపతి బప్పా మోరియా" అంటూ జైజైకారాలు చేశారు. మహిళలు, చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో వీధులు గణేశ నామస్మరణతో మార్మోగాయి. గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.అనంతరం శోభాయాత్ర రుద్రూర్ రోడ్ వైపున ఉన్న పసుపువాగు వద్దకు చేరుకుంది. అక్కడ గణనాథుల విగ్రహాలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా భక్తులు గణేశుని కృప తమ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఆర్డీవో విజయకుమారి, ఎమ్మార్వో విఠల్, ఏసీపీ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ, ఫ్లోర్ లీడర్ తూము శరత్ రెడ్డి, వీడీసీ చైర్మన్ గంగాధర్ రావు పట్వారి, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, చక్రేశ్వర శివాలయం అభివృద్ధి కమిటీ సభ్యులు లక్ష్మణ్ రావు పటేల్, మారుతీ మందిరం చైర్మన్ గుండేడి శంకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాము, పట్టణ సీఐ వెంకట నారాయణ,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ ,పట్టణ బీజేపీ అధ్యక్షుడు గోపి ,విద్యుత్ శాఖ ఏఈ నాయిని కృష్ణ , సార్వజనిక్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పూజారి లింగం, సభ్యులు ,గుమ్ముల అశోక్ రెడ్డి, బీర్కూర్ బుజ్జి, బాలరాజ్, రుద్ర సత్యనారాయణ, పోశెట్టి, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ,కార్యకర్తలు , శివాలయం కమిటీ సభ్యులు ,మారుతీ మందిరం కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.నిమజ్జన శోభాయాత్రలో పట్టణ ప్రజలు, మహిళలు, చిన్నారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో బోధన్లో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు సమన్వయంతో వ్యవహరించి నిమజ్జన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# దామరంచలో హోరాహోరీ వేలం పాట!

**రూ.85 వేలకు దక్కించుకున్న ప్రభంజన్‌రెడ్డి**



**బీర్కూర్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** దామరంచ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి లడ్డూ వేలం పాటను ఘనంగా నిర్వహించారు. హనుమాన్ గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేలం పాటలో గ్రామస్థులు, భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. లడ్డూను దక్కించుకునేందుకు పలువురు పోటీపడటంతో వేలం పాట ఉత్కంఠభరితంగా సాగింది. హోరాహోరీగా సాగిన వేలం పాటలో కమలాకర్‌రెడ్డి కుమారుడు ప్రభంజన్‌రెడ్డి అత్యధికంగా రూ.85,000కు పాట పాడి గణపతి లడ్డూను దక్కించుకున్నారు. దీంతో గణేష్ మండలి సభ్యులు, గ్రామస్థులు ప్రభంజన్‌రెడ్డిని అభినందించారు. డ్డూనుదక్కించుకోవడం పట్ల ప్రభంజన్‌రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. వినాయకుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం కార్యక్రమం భక్తులు, గ్రామస్థుల సందడితో ఉత్సాహభరితంగా సాగింది. కార్యక్రమంలో హనుమాన్ గణేష్ మండలి సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన

**ఏవో భాను శ్రీ, ఏఈఓ రాకేష్ మినుకుల**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఇస్సన్నపల్లి గ్రామంలో శుక్రవారం క్షేత్ర స్థాయిలో సర్వేయర్లు నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను ఏఈఓ రాకేష్ మినుకుల , సర్పంచ్ దొకి లచ్చయ్య , ఉప సర్పంచ్ రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వేయర్లకు మరియు రైతులకు పలు కీలక సూచనలు చేయడం జరిగింది.సర్వే నంబర్ల వారీగా పంట వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా అత్యంత కచ్చితంగా నమోదు చేయాలి. సర్వేయర్లు నమోదు చేసే ఈ వివరాలనే భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలకు ప్రామాణికంగా తీసుకుంటారు కాబట్టి, ఎక్కడా తప్పులు జరగకుండా జాగ్రత్తగా సర్వే నిర్వహించాలి.

**రైతులకు సూచనలు..!**

డిజిటల్ క్రాప్ బుకింగ్ ఆన్‌లైన్‌లో నిర్వహించడానికి రెవెన్యూ గ్రామానికి ఒక సర్వేయర్‌ను ప్రత్యేకంగా నియమించడం జరిగింది. రైతులు తమ గ్రామ సర్వేయర్‌కు అందుబాటులో ఉండి, తమ సర్వే నంబర్ల వారీగా సాగు చేస్తున్న పంట వివరాలను మరియు పంట రకాన్ని సరిగ్గా నమోదు చేసుకోవాలని సూచడమైనది.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సత్యవతి, జిపిఓ స్వామి, రైతులకు డిజిటల్ కార్డులను అందజేయడం జరిగింది. సర్వేయర్ చింతల రవీందర్, రైతులు దోమకొండ బైరయ్య,శంకర్, రాజు, శేఖర్,నరేష్ ,భూమయ్య, బాలయ్య,సంజీవ్ రైతులు పాల్గొన్నారు.

# ఆయిల్‌పామ్ సాగుతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి)** గాంధారి మండలంలో శుక్రవారం ఆయిల్‌పామ్ గెలల కోత కార్యక్రమం నిర్వహించారు. మండలానికి చెందిన రైతు శానం భాస్కర్ నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్‌పామ్ పంటను సాగు చేస్తున్నారు. ఆయన ఆయిల్‌పామ్ తోటలో గెలల కోత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు శానం భాస్కర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు తన నాలుగు ఎకరాల ఆయిల్‌పామ్ తోట నుంచి సుమారు 14 టన్నుల దిగుబడి పొందినట్లు తెలిపారు. ఆయిల్‌పామ్ సాగుతో తక్కువ ఖర్చుతో అధిక లాభాలను పొందుతున్నానని, ఇతర పంటలతో పోలిస్తే తక్కువ శ్రమతో, తక్కువ నీటి వినియోగంతో ఈ పంటను సాగు చేయవచ్చని తెలిపారు. అలాగే, ఆయిల్‌పామ్ గెలలను సంబంధిత కంపెనీ కొనుగోలు చేస్తుండటంతో మార్కెటింగ్ విషయంలో రైతులకు భరోసా ఉంటుందని, అందువల్ల మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు ముందుకు రావాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జ్యోతి, మండల ఉద్యాన శాఖ అధికారి సుమన్, హిందుస్థాన్ యూనిలీవర్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ చంద్రబాబు, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, క్లస్టర్ మేనేజర్ సాయికుమార్, ఫీల్డ్ ఆఫీసర్లు రవీందర్, ప్రదీప్తో పాటు ఆయిల్‌పామ్ రైతులు పాల్గొన్నారు.

# భారీ ధర పలికిన లడ్డు వేలం పాట.

**71,121 కు కైవసం చేసుకున్న పప్పు రామ్.**



**రెంజల్, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో గల శ్రీ రామ యూత్ గణేష్ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్ఠించి గత 11 రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలం పాటను నిర్వహించారు. ఈ లడ్డు వేలం పాటలో బాలాజీ స్వీట్ హోమ్ ఓనర్ పప్పు రామ్ గత 11 రోజులుగా ఎంతో భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో పూజలు అందుకున్నటువంటి లడ్డును తన కైవసం చేసుకున్నాడు. అనంతరం మట్టి గణపతి విగ్రహాన్ని రామాలయ ఆవరణలోనే గ్రామంలోని మహిళలందరూ పసుపు కుంకుమ కలిపినటువంటి నీళ్లను పోసి నిమర్జనం చేశారు. అనంతరం లడ్డును కైవసం చేసుకున్న పప్పు రామ్ ను సర్పంచ్ లచ్చావార్ సువాసినినితిన్ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అనంతరం మండప నిర్వాహకులు మాట్లాడుతూ మా గ్రామంలో మొదటిసారిగా మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరిగిందని అలాగే ప్రతి ఏటా ఇలాగే మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించడం జరుగుతుందని అలాగే ప్రతి ఒక్కరూ మట్టి గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించి పర్యావరణాన్ని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పెద్ద ఎత్తున మహిళలు, యువకులు మండపం పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన గ్రంథాలయం

-మొదటిపేజీ తరువాయి

వినియోగంలో విచక్షణ అవసరమని మహేష్ కుమార్ గౌడ్ సూచించారు. సోషల్ మీడియాను కేవలం వినోదానికి పరిమితం చేయకుండా విద్య, విజ్ఞానం, నైపుణ్యాభివృద్ధికి ఉపయోగించుకోవాలని యువతకు సూచించారు.యువతకు గ్రంథాలయాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులు గ్రంథాలయ సభ్యత్వం తీసుకుని పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రంథాలయాల ద్వారా పొందేలా ప్రోత్సహించాలని అన్నారు.నూతన గ్రంథాలయం నిజామాబాద్ పట్టణంలోని విద్యార్థులు, యువతతో పాటు ప్రజలందరికీ విజ్ఞాన కేంద్రంగా నిలిచేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రంథాలయ నిర్వాహకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

**చెలిమెల శ్రీనివాస్ - ధర్పల్లి సర్పంచ్**



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 25** అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్ అన్నారు మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతు నిరుపేదల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం దశలవారీగ ఇండ్లు మంజూరు చేస్తుందని తెలిపారు ఎవరు కూడా దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ సొసైటీ చైర్మన్ చెలిమెల చిన్నారెడ్డి వీడిసి చైర్మన్ ఆర్మూర్ రంజిత్ రెడ్డి ఉప సర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

# మహేష్ కుమార్ గౌడ్‌కు ఘన సన్మానం

**రెండేళ్ల పదవీకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా అభినందనలు**



**డిచ్‌పల్లి, ప్రజాజ్యోతి సెప్టెంబర్ 25:** టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రెండేళ్ల పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా డిచ్‌పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు శాంసన్. డిసిసి.జిల్లా అధ్యక్షులు నాగేష్ రెడ్డి. ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. నడిపల్లి గ్రామంలోని మెట్టు శాంసన్ నివాసంలో మహేష్ కుమార్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహేష్ కుమార్ గౌడ్ తన రెండేళ్ల పదవీకాలం పూర్తి కావడంతో. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేశారని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులను సమన్వయం చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్, దశరథ్. ఆనంద్. మాజీ కార్పొరేటర్ చాంగు బాయ్. సాయి రెడ్డి అజార్. ప్రభాకర్. దేవకర్ణ. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట్ మండల పరిధిలో విద్యుత్ శాఖ అధికారులకు సన్మానం



**ప్రజా జ్యోతి, లింగంపేట్ సెప్టెంబర్ 25** లింగంపేట్ మండల కేంద్రంలో విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ శాఖ బాధ్యతను సక్రమంగా నిర్వహించారని వినాయక నిమజ్జనం లో ఇలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని లింగంపేట ఉప సర్పంచ్ అన్నారు అనంతరం విద్యుత్ శాఖ డి ఈ సత్యనారాయణ, ఏడి మల్లేశం, ఏ ఈ లు ధర్మేంద్ర, భాస్కర్, అశోక్, లైన్ మెన్ ఆదిరెడ్డి, మహేబ్ లకు లింగంపేట ఉపసర్పంచ్ ప్రసాద్ గౌడ్ శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బాలకిషన్, లక్ష్మణ్, సునీల్, గ్రామపంచాయతీ సిబ్బంది సాయిలు, అరుణ్,ఆజాం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి సీతక్క సమీక్షా సమావేశం ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

**-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి) ఈ నెల 28వ తేదీ సోమవారం కామారెడ్డి వేదికగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క నిర్వహించనున్న సమీక్షా సమావేశం ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శుక్రవారం సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉమ్మడి నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన అధికారులతో నిర్వహించనున్న ఈ సమీక్షా సమావేశానికి సంబంధించి వేదిక ఏర్పాట్లు, శాఖల వారీగా నివేదికల సిద్ధం, సమావేశానికి అవసరమైన ఇతర ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంత్రి సమీక్షా సమావేశానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖల వారీగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, వాటి పురోగతి, పెండింగ్ అంశాలు, సాధించిన లక్ష్యాలు తదితర వివరాలతో సమగ్ర నివేదికలను సిద్ధం చేయాలని అధికారులకు తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మంత్రి పర్యటన నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమాన్ని రూమ్ నంబర్ 25కు మార్చినట్లు అధికారులు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జెడ్పీ సీఈఓ చందర్, డీఆర్డీఓ దామోదర్ రెడ్డి, డీఆర్ఓ పాండు, ఏఓ మసూద్ హైమద్, పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శెట్టిపల్లి మరియు సంగారెడ్డి గ్రామంలో నిమజ్జనానికి తరలి వెళ్తున్న గణనాథులు



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 25** శెట్టిపల్లి గ్రామంలో శ్రీ హనుమాన్ మందిర్ వద్ద వినాయక నిమజ్జనానికి గ్రామస్తులు డీజేలు లేకుండా కళాకారులు నృత్యాలతో మరియు ఆటపాటలతో గణపయ్యను కొలుస్తూ ముందుకు సాగారు ఇట్టి శోభాయాత్రకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు

## బై.. బై.. గణేషా..!

**-మొదటిపేజీ తరువాయి**



డప్పు చప్పుళ్లు, సాంస్కృతిక యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. "గణపతి బప్పా మోరియా" నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. అనంతరం ఎల్లారెడ్డి పట్టణంలోని పెద్ద చెరువులో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి ప్రమాదాలు, అపశ్రుతులు లేకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఎల్లారెడ్డి మున్సిపల్ యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టారు. ఎల్లారెడ్డి ఆర్డీఓ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, తహసీల్దార్ ప్రేమ్ కుమార్ నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తూ నిర్వహించారు.

## గాంధారిలో ఆయిల్‌పామ్ తోటను పరిశీలించిన జిల్లా అధికారిణి జ్యోతి





**గాంధారి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలం తిమ్మాపూర్‌లోని ఆయిల్‌పామ్ కలెక్షన్ సెంటర్‌ను జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి జ్యోతి శుక్రవారం పరిశీలించారు. ఎఫ్ఎఫ్‌బీ గెలల హార్వెస్టింగ్, లోడింగ్ ప్రక్రియను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం రైతు షానమ్ భాస్కర్‌రెడ్డికి చెందిన నాలుగు ఎకరాల ఆయిల్‌పామ్ తోటను హెచ్‌యూఎల్ ప్రతినిధులతో కలిసి సందర్శించారు. తోటలో దిగుబడి, గెలల నాణ్యత, హార్వెస్టింగ్ విధానాలను పరిశీలించి రైతుకు పలు సూచనలు చేశారు. ఆయిల్‌పామ్ సాగుకు అవసరమైన డ్రిప్ పరికరాలు, సబ్సిడీపై లభించే ఇతర పరికరాల గురించి రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌యూఎల్ అధికారులు, రైతులు, మహీంద్రా ఈపీసీ డ్రిప్ డీలర్ అర్ల రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోల్కంపేట గ్రామంలో డీజేలను సీజ్ చేసిన పోలీసులు



**ప్రజా జ్యోతి లింగంపేట్ సెప్టెంబర్ 25** లింగంపేట్ మండలం పోల్కంపేట గ్రామంలో వినాయక నిమజ్జన సందర్భంలో నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన డీజేలను సీజ్ చేసినట్లు ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డీజెలను వినియోగించినందుకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు వినాయక నిమజ్జన సమయంలో డీజేల కంటే డప్పు వాయిద్యాలు భజన కార్యక్రమాలతో ప్రశాంతంగా వేడుకలు నిర్వహించుకోవాలని తెలిపారు.

## మలుపే ముప్పుగా దగ్గి వద్ద ప్రమాదాలకు నిలయం

**-మొదటిపేజీ తరువాయి**

**ఆకస్మిక ఎంట్రీ.. ఎగ్జిట్‌లే ప్రధాన సమస్య**

హైవేపై వేగంగా వస్తున్న వాహనాల మధ్యలో హోటళ్లు, ధాబాలకు వెళ్లేందుకు అకస్మాత్తుగా వాహనాలు మళ్లడం ప్రమాదాలకు కారణమవుతోందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా మలుపు ప్రాంతాల్లో సర్వీస్ రోడ్లు, స్పీడ్ బ్రేకర్లు, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

**ఎన్ హెచ్ ఎ ఐ ప్రత్యేక దృష్టి సారించాలి**

దగ్గి గ్రామ పరిధిలోని ఈ ప్రమాదకరమైన మలుపుపై ప్రత్యేకంగా రోడ్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. కొత్తగా హోటళ్లు, ధాబాలు, వాణిజ్య సముదాయాలకు యాక్సెస్ అనుమతులు (ఎంట్రీ /ఎగ్జిట్ పెర్మిషన్స్ ) ఇచ్చే సమయంలో రహదారి భద్రతను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఐలమ్మ ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా భాస్కర్

**మూడోసారి బాధ్యతలు అప్పగింత**



**గాంధారి, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి )** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా చిన్నోళ్ల భాస్కర్ మూడోసారి నియమితులయ్యారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో ఈ నియామకాన్ని ప్రకటించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, రజక ఫెడరేషన్ చైర్మన్ దాసరి అజయ్‌కుమార్, కోనే సంపత్, బాలాపూర్ బాల్రాజ్, దుబ్బాక రమేష్ తదితరుల సమక్షంలో భాస్కర్ నియామకం ఖరారైంది. గాంధారి మండలం పేట్‌సంగం గ్రామానికి చెందిన చిన్నోళ్ల భాస్కర్ రజక సంఘం కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తనపై నమ్మకంతో మూడోసారి రాష్ట్ర కన్వీనర్ బాధ్యతలు అప్పగించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్యతో పాటు ఇతర నేతలకు భాస్కర్ కృతజ్ఞతలు తెలిపారు. రజక వర్గాల అభ్యున్నతికి, చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఆర్టీఐ జిల్లా స్థాయి సమన్వయ కమిటీకి వడ్ల శివరాం శ్రీను ఎంపిక



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** సమాచార హక్కు చట్టం-2005 అమలు, ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో కామారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఆర్టీఐ సమన్వయ కమిటీకి బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన ఆర్టీఐ కార్యకర్త వడ్ల శివరాం శ్రీను ఎంపికయ్యారు. ఆయన పేరును జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సభ్యుడిగా బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి లేఖ నం. ఖీ/2093/2026 ద్వారా జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపారు. వడ్ల శివరాం శ్రీను గత నాలుగేళ్లుగా సమాచార హక్కు చట్టం రంగంలో పనిచేస్తూ ప్రజలకు ఆర్టీఐ చట్టం ద్వారా తమ హక్కులను తెలుసుకునేలా అవగాహన కల్పిస్తున్నారని ప్రతిపాదనలో పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి చేతుల మీదుగా వడ్ల శివరాం శ్రీనుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టం-2005 సమర్థవంతంగా అమలయ్యేలా సమన్వయ కమిటీ తన వంతు కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని చట్టబద్ధంగా పొందే విధానంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి చేస్తానని వడ్ల శివరాం శ్రీను పేర్కొన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆర్టీఐ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చట్టపరమైన సమాచారాన్ని అందించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. తనను జిల్లా స్థాయి సమన్వయ కమిటీకి ఎంపిక చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తనకు పూర్తి స్థాయిలో సహకారం అందించిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్, సెకండ్ క్లాస్ మాజీ న్యాయమూర్తి ఎం.ఎ. సలీంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సమాచార హక్కు చట్టం అమలు కోసం కృషి చేస్తానని వడ్ల శివరాం శ్రీను తెలిపారు.

## దివ్యాంగులకు ఫిజియోథెరపీ

**-- ఎంఈఓ కే. శ్రీనివాస్**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల దివ్యాంగుల పాఠశాల లో శుక్రవారం డాక్టర్ అక్షయ్ కుమార్ ఫిజియోథెరపీ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ పాల్గొని పర్యవేక్షించి తల్లిదండ్రులకు తగు సూచనలు చేశారు. వారానికి రెండు రోజులు నిర్వహించే క్యాంపులో శారీరక వైకల్యం గల విద్యార్థులు క్రమం తప్పకుండా వచ్చి డాక్టర్ ద్వారా చికిత్స పొందినట్లయితే వారి వైకల్యాన్ని కొంత మేరకు నివారించి వారి జీవన నైపుణ్యాలను పెంపొందించవచ్చు అని తెలియజేశారు. భవిత పాఠశాల సిబ్బంది రమేష్, కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ మహమూద్ పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనంలో పోలీసులపై దాడికి యత్నం అయిదుగురుపై కేసు నమోదు



**ప్రజా జ్యోతి, లింగంపేట్ సెప్టెంబర్ 25** లింగంపేట్ మండల కేంద్రంలో వినాయక శోభాయాత్రలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్న సమయంలో పోలీస్ విధులకు ఆటంకం కలిగించారు. ఈ ప్రయత్నంలో దాడికి ప్రయత్నించిన వారు పెద్దపులి నరేష్, దురిశెట్టి ఉమేష్ ,పెద్దపులి నవీన్ శెట్టిపల్లి శివ సాయి, పంబల వినోద్ ల పై కేసు నమోదు చేసినట్లు లింగంపేట్ ఎస్సై దీపక్ కుమార్ వెల్లడించారు.

## ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా ఉచిత షుగర్ పరీక్షలు

**19 మందికి పరీక్షలు.. 7 మందిని ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్**



**బీర్కూర్, సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి):** ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ 320 డి ఆదేశాల మేరకు బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత షుగర్ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. బీర్కూర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రజలకు ఉచితంగా రక్తంలో చక్కెర స్థాయిలను పరీక్షించారు. ఈ సందర్భంగా మొత్తం 19 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించగా, అందులో షుగర్ స్థాయిలు అధికంగా ఉన్న 7 మందిని తదుపరి వైద్య పరీక్షలు, చికిత్స కోసం బీర్కూర్ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ప్రజలు తమ ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, క్రమం తప్పకుండా షుగర్ పరీక్షలు చేయించుకోవాలని లయన్స్ క్లబ్ సభ్యులు సూచించారు.

ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ నారాం ప్రవీణ్, లయన్స్ జోన్ చైర్మన్ సితలె రమేష్, సీనియర్ లయన్ హొరిగె శ్రీనివాస్, లయన్ కార్తీక్ పటేల్, మేకల కార్తీక్, గ్రామ యువకులు అబ్దుల్ నయీం, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామపంచాయతీ ప్రణాళికలు రూపొందించాలి





**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి ) :** గ్రామాల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని అభివృద్ధి పనులను చేపట్టాలని జిల్లా డీఆర్డివో దామోదర్ సూచించారు. వికసిత గ్రామపంచాయతీ ప్రణాళిక (వీజీపీపీ) రూపకల్పన, అమలుపై ఎల్లారెడ్డి మండలంలోని మీసాన్ పల్లి రైతు వేదికలో ఎల్లారెడ్డి, నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, మండలస్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్డీఓ దామోదర్ మాట్లాడుతూ.. గ్రామాల సమగ్ర అభివృద్ధికి వికసిత గ్రామపంచాయతీ ప్రణాళిక ఎంతో కీలకమన్నారు. గ్రామ ప్రజల అవసరాలలు ఒక రెండవ 2026 అక్టోబర్ 2వ తేదీలోగా ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించి వీజీపీపీ తయారీ ప్రాణాలికను పూర్తి చేయాలన్నారు. స్థానిక సమస్యలు 375 పనులు అందుబాటులో ఉన్న వనరులను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తే మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి తదితర రంగాల్లో గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

**వరి సాగును తగ్గించాలి**

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో పంటల సాగులో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి ఉద్యానవన పంటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వికసిత గ్రామపంచాయతీ ప్రణాళికలో భాగంగా కూలీలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకుడు గుంతలు, పంట పొలాల వద్ద నీటి కుంటల ఏర్పాటును ప్రోత్సహించాలని సూచించారు.

పలు అంశాలపై శిక్షణ

వీజీపీపీ ప్రణాళిక రూపకల్పనలో భాగంగా గ్రామస్థాయిలో అవసరాల గుర్తింపు, నీటి భద్రత, గ్రామీణ జీవనోపాధి, విపత్తుల నిర్వహణ, వివిధ శాఖల సమన్వయం, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు, సర్పంచులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన పంట పొలాలు, గ్రామ చిత్రపటాల నమూనాలను అదనపు అధికారులు, సర్పంచులతో కలిసి పరిశీలించారు. ముందస్తుగానే నమూనాలను రూపొందించుకుని గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ దామోదర్, డీపీఓ, ఎల్లారెడ్డి, నిజాంసాగర్, మహమ్మద్ నగర్ మండలాల ఎంపీడీవోలు తాహెరా బేగం, ఎపివోలు వివిధ మండలాల గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# డీజే పర్మిషన్ కావాలని వాటర్ ట్యాంక్ ఎక్కిన యువకుడు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని పోసానిపేట గ్రామంలో వినాయక చవితి నిమజ్జనోత్సవ కార్యక్రమంలో భాగంగా డీజే పర్మిషన్ కావాలని అందులోను సీఎం రేవంత్ రెడ్డి పాట కావాలని లేదంటే వాటర్ ట్యాంక్ నుంచి కిందకు దూకుతా అని కురుమ మహేష్ అనే యువకుడు వాటర్ ట్యాంక్ పైకి ఎక్కడశీ జరిగింది. స్థానిక ఎస్సై టీ. మురళి ఆదేశాల మేరకు విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ హరీష్ రెడ్డి, మహేష్, సంతోష్, కానిస్టేబుల్ సమాచారం తెలుసుకొని వాటర్ ట్యాంకు పైకి ఎక్కిన,కురుమ మహేష్ ను నచ్చజెప్పి కిందికి దిగమని ప్రయత్నం చేస్తూ కానిస్టేబుల్స్ వాటర్ ట్యాంక్ పైకి ఎక్కి న కురుమ మహేష్ కు కౌన్సిలింగ్ ఇచ్చి కిందికి దింపారు. తదుపరి స్థానికులు ఊపిరి పీల్చుకొని హర్షం వ్యక్తం చేశారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు

ఇస్రోజీవాడిలో ఘనంగా వినాయక నిమజ్జనము

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామ ప్రజలు.. పాలకవర్గ సభ్యులు



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. గత పది, పదకొండు రోజులుగా గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో శుక్రవారం గణనాథుడి నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామంలో ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి గ్రామ ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకెళ్లారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు. భక్తుల జయజయధ్వానాలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను గ్రామ ప్రజలు ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

నిమజ్జన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. పది రోజులుగా భక్తుల పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరడంతో ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ముగిశాయి.

# తడి హిప్పర్గ ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికిన భక్తులు

పోలీసుల పటిష్ట బందోబస్తు.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగింపు




**మద్నూర్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి )** మద్నూర్ మండలం తడి హిప్పర్గ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

గ్రామంలోని వివిధ గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లి తడి హిప్పర్గ పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువకులు, భక్తులు ఉత్సాహంగా నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. డప్పులు, భక్తి గీతాలు, జై గణేశ్ నినాదాలతో గ్రామంలో సందడి నెలకొంది. మహిళలు, చిన్నారులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. చెరువు వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నారు. మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో గ్రామ ప్రజలు, గణేష్ మండలి సభ్యులు, పోలీసు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండళ్ల నిర్వాహకులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గణనాథునికి ఘనంగా వీడ్కోలు..



**సదాశివనగర్, సెప్టెంబర్ 25(ప్రజాజ్యోతి )** సదాశివనగర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వివిధ గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఊరేగింపుగా వాడవాడనా భక్తిశ్రద్ధలతో భక్తులు కోలాటాలతో డప్పులు, బ్యాండ్ మేళాలు, భక్తిగీతాలు, జై గణేశ్ నినాదాలతో నిమజ్జన ఊరేగింపులు ఉత్సాహంగా సాగాయి. యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు. గణేష్ విగ్రహాల అలంకరణలు, ఊరేగింపులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది.

# సోమిర్యాగడ్ తాండ గణేష్ లడ్డును దక్కించుకున్న సర్పంచ్



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని సోమిర్యాగడ్ తాండలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. తాండలోని స్మాట్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో వద్ద వినాయకుడి లడ్డూ వేలం ఈ వేలం పాటలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సోమిర్యాగడ్ తాండ సర్పంచ్ మాలోత్ ప్రియాంక గణేష్ నాయక్ చివరకు రూ. 28,016లకు గణేష్ లడ్డూను దక్కించుకున్నారు. లడ్డూను దక్కించుకున్న సర్పంచ్ మాలోత్ ప్రియాంక గణేష్ నాయక్ ను గ్రామ పెద్దలు, యువకులు, గణేష్ మండలి సభ్యులు అభినందించారు. అనంతరం లడ్డూను కుటుంబ సభ్యులతో కలిసి భక్తితో ఇంటికి తీసుకెళ్లారు.


# మాచాపూర్ విద్యార్థినికి రూ.లక్ష ప్రోత్సాహకం






**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి):** పదో తరగతిలో ప్రతిభ కనబరిచిన మాచాపూర్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినికి అరుదైన గౌరవం దక్కింది. ఎల్లారెడ్డి మండలం మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన బోనగిరి అంజయ్య కుమార్తె బోనగిరి నందిని ఎల్లారెడ్డి నియోజకవర్గ టాపర్‌గా నిలిచి రూ.లక్ష ఉపకార వేతనం అందుకున్నారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'చదువుకో తెలంగాణ' కార్యక్రమంలో భాగంగా గురువారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ శివప్రతాప్ శుక్లా, సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా నందిని ఈ పురస్కారాన్ని అందుకున్నారని గ్రామస్తులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఈ ఉపకార వేతనాలు అందిస్తున్నట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కాస్పరస్ జాకోబస్ హెండ్రిక్ క్రోమ్‌హౌట్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 632 మంది విద్యార్థులను ఎంపిక చేయగా, తొలి విడతలో 134 మందికి ఉపకార వేతనాలు అందించినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర టాపర్‌కు రూ.5 లక్షలు, రెండో స్థానానికి రూ.3 లక్షలు, జిల్లా టాపర్లకు రూ.2 లక్షలు, నియోజకవర్గ టాపర్లకు రూ.లక్ష చొప్పున ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల టాపర్లకు మొత్తంగా రూ.2.2 కోట్ల ప్రోత్సాహకాలు అందించనున్నట్లు వెల్లడించారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ టాపర్‌గా నిలిచి రూ.లక్ష పురస్కారం అందుకున్న నందినిని గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**ఎల్లారెడ్డి, సెప్టెంబర్ -25(ప్రజా జ్యోతి )** గణేష్ శోభాయాత్రలో పాల్గొని నిమజ్జన కార్యక్రమాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోనీ పెద్దచెరువు వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ శ్రీ పద్మ శ్రీకాంత్ పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా సజావుగా జరిగేలా అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అలాగే చెరువులో దిగి ఎవరైనా గణపతులు వేయటం వలన ఈత రాని వారికి ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటం మూలంగా రెండు హైడ్రా క్రేన్ లను ఏర్పాటు చేసి వాటి ద్వారా నిమజ్జన కార్యక్రమం జరిపిస్తున్నాం అని అలాగే ముందు జాగ్రత్తగా గజ ఈతగాళ్లను కూడా రప్పించడం జరిగింది అని చైర్మెన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఎంఆర్ఓ, ఫైర్ ఆఫీసర్లు, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. నిమజ్జన ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ మరియు ఇతర మౌలిక వసతులను పరిశీలించారు.

ప్రజలు మరియు గణేష్ ఉత్సవ నిర్వాహకులు అధికారులకు సహకరించి, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.

## తడి హిప్పర్గ గ్రామంలో వైభవంగా ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన:

**ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి కృషితో పేదల సొంతింటి కల సాకారం!**



**మద్నూర్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి )** తెలంగాణలోని కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలంలో తడి హిప్పర్గ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పండుగ వాతావరణం వ్యక్తమవుతోంది. ఇందులో భాగంగానే మద్నూర్ మండలం తడి హిప్పరగ గ్రామంలో మూడవ విడత కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ఈరోజు అధికారికంగా శంకుస్థాపన (ముగ్గు వేయడం) కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె గారు నేతృత్వం వహించగా, గ్రామ పంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్ గారు, ఉప సర్పంచ్ గారు, గ్రామ బిఎల్ఓ భీంరావు గారు మరియు మేస్త్రీ కాంట్రాక్టర్ మనోజ్ కుమార్ గారు పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్ల స్థలాల్లో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, ముగ్గులు వేసి నిర్మాణ పనులను అధికారికంగా ప్రారంభించారు.

ముఖ్య నాయకులు, । ప్రముఖుల సమక్షంలో..

ఈ శుభకార్యక్రమంలో గ్రామానికి చెందిన ముఖ్య నాయకులు, ప్రముఖులైన రాజు, విశ్వజిత, హన్మంత్ రావు, సురేష్, వెంకట్, దత్తు, రాజు ఖరిగే, భారత్ దత్తు, అవినాష్, మొయిబ్, శివాజీ, ఆనంద్, గణపతిరావు, శంకర్, సురేష్ మరియు కంబ్లె మధుకర్ . మనోజ్ కుమార్. ప్రదీప్ హోర్నె. చందర్ హోర్నె. బలిరామ్ హోర్నె. కాంత్ పవార్. మరోతి హోర్నె. రంజన హోర్న్. అమోల్ హోర్న్. శాంతిబాయ్ హోర్న్. రంజన హోర్నె. అంజంబాఇ. సాయవా హోర్న్. దైవశాల. హోర్నె. జాయిశ్రీ.తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

**జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి కృషి అమోఘం:**

ఈ సందర్భంగా సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె, పంచాయతీ కార్యదర్శి జ్యోతి జాదవ్ మరియు స్థానిక నాయకులు, లబ్ధిదారులు మాట్లాడుతూ... జుక్కల్ నియోజకవర్గంలో గూడు లేని ప్రతి పేదవానికి సొంతింటి కల నెరవేర్చాలనే సంకల్పంతో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని కొనియాడారు. ఆయన నిరంతర కృషి, పట్టుదల వల్లే తడి హిప్పర్గ గ్రామానికి మూడవ విడతలో పెద్ద సంఖ్యలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని స్పష్టం చేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారికి ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో తమ సొంతింటి కల సాకారం కాబోతుండటంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. నియోజకవర్గవ్యాప్తంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందేలా చూస్తామని స్థానిక నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

## కామారెడ్డిలో జిల్లాస్థాయి నెట్‌బాల్ ఎంపిక పోటీలు

అండర్-16, అండర్-19తో పాటు సీనియర్ విభాగాల్లో ఎంపికలు

**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లాలో నెట్‌బాల్ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసేందుకు జిల్లాస్థాయి ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు కామారెడ్డి నెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ తెలిపారు. తెలంగాణ నెట్‌బాల్ సంఘం ఆదేశాల మేరకు కామారెడ్డి నెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఎంపిక పోటీలను సెప్టెంబర్ 30న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాస్థాయి ఎంపిక పోటీలు బిక్నూర్‌లోని జెడ్‌పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల వేదికగా జరగనున్నాయి. ఈ పోటీల్లో వివిధ వయస్సు, కేటగిరీలకు చెందిన క్రీడాకారులకు అవకాశం కల్పించనున్నారు. సబ్-జూనియర్ విభాగంలో అండర్-16 సంవత్సరాల బాలురు, బాలికలకు, జూనియర్ విభాగంలో అండర్-19 సంవత్సరాల బాలురు, బాలికలకు ఎంపిక పోటీలు నిర్వహించనున్నారు. అలాగే సీనియర్ ఓపెన్ కేటగిరీలో పురుషులు, మహిళలకు కూడా ఎంపికలు జరగనున్నాయి. జిల్లాలో నెట్‌బాల్ క్రీడపై ఆసక్తి ఉన్న యువత, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఎంపిక పోటీలకు అర్హత కలిగిన క్రీడాకారులు నిర్ణీత తేదీన బిక్నూర్ జెడ్‌పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల వేదికకు హాజరై ఎంపిక ప్రక్రియలో పాల్గొనాలని కోరారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులను తదుపరి స్థాయి పోటీలకు ఎంపిక చేసే అవకాశం ఉండటంతో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనాలని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలు, పాఠశాలలు, కళాశాలల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులు కూడా ఈ ఎంపికల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు.

తేదీ: సెప్టెంబర్ 30, 2026

వేదిక: జెడ్‌పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాల, బిక్నూర్, కామారెడ్డి జిల్లా

క్రీడాకారులు ఎంపిక ప్రక్రియకు అవసరమైన వివరాలతో నిర్ణీత సమయానికి హాజరై పోటీల్లో పాల్గొనాలని కామారెడ్డి నెట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్ కోరారు.

## పడంపల్లి గ్రామం అంగన్వాడి కేంద్రంలో సామూహిక సీమంతాలు.



**మద్నూర్ సెప్టెంబర్.25(ప్రజాజ్యోతి )** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలంలోని పడంపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు గ్రామ సర్పంచ్ వాగ్మారే విజయ కుమారి సంజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని అంగన్వాడీ టీచర్ లక్ష్మీబాయి పటేల్ తెలిపారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాటు చేసిన సామూహిక సీమంతాల కార్యక్రమంలో గ్రామానికి చెందిన గర్భవతులకు సీమంతాలు నిర్వహించి ఆరోగ్య విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆర నియమాలను పోషక పదార్థాలను తప్పకుండా తీసుకొని నెల వారీగా ఆరోగ్య పరీక్షలు స్థానిక ఆశా వర్కర్ సహకారంతో నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉపసర్పంచ్ అంగన్వాడీ టీచర్ లక్ష్మీబాయి పటేల్, గ్రామానికి చెందిన పలువురు గర్భవతులు బాలింతలు కిశోర బాలికలు మహిళా సంఘాల నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమర్జనం సందర్భంగా వినాయకుని దర్శించుకున్న ఎంఆర్పిఎస్ జుక్కల్ నియోజవర్గ నాయకుడు.



**మద్నూర్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి )** కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల్ లచ్చన్ గ్రామంలో ఫ్రెండ్స్ గణపతి బిచ్కుంద మండల హసగుల్ యువసేన గణేష్ మండలి డోంగ్లి మండల్ లింబూర్, దోతి, గణేష్ నిమజ్జనం సందర్భంగా వినాయకుని పూజలు హారతులు చేయించి దర్శించుకున్న ఎమ్మార్పీఎస్ జుక్కల్ నియోజకవర్గం యాదవ్ సూర్యవంశ దర్శించుకున్నారు గణేష్ మండపం దగ్గర ఎంఆర్పిఎస్ నాయకులకి శాలువాతో ఘనంగా సన్మానం చేసినట్లు గణేష్ మండలి సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో విజయ్ గాయక్వాడ్, హనుమంత్ , లక్ష్మణ్ హస్గుల్, యాదవ్ లింబూర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర

మహిళల సాంప్రదాయ నృత్యాలతో గణనాథునికి ఘన వీడ్కోలు

భారీగా తరలివచ్చిన భక్తులు.. ఆకట్టుకున్న శోభాయాత్ర

వివేకానంద యూత్ క్లబ్ లక్కీ డ్రాలో లడ్డూ గెలుచుకున్న నస్కంటి రామచంద్రం



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టెక్రియాల్ గ్రామం 13వ వార్డులో వినాయక నిమజ్జన శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత కొన్ని రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడిని నిమజ్జనం సందర్భంగా ఘనంగా ఊరేగించారు. శోభాయాత్రలో పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని గణేశునికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు.

శోభాయాత్రలో మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ఆటపాటలు, నృత్యాలతో సందడి చేశారు. మహిళల సాంప్రదాయ నృత్యాలు, యువత ఉత్సాహం, భక్తుల జై గణేశ్ నినాదాలతో టెక్రియాల్ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువత, మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు.

వివేకానంద యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో భక్తులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన లడ్డూ లక్కీడ్రా కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. లక్కీడ్రాలో నస్కంటి రామచంద్రం లడ్డూను గెలుచుకున్నారు. లక్కీడ్రా విజేతగా నిలిచిన రామచంద్రంను యూత్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు.

నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, స్థానికులు తగిన ఏర్పాట్లు చేశారు. భక్తులు క్రమశిక్షణతో శోభాయాత్రలో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన గ్రామ ప్రజలకు వివేకానంద యూత్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్లారెడ్డిలో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర





**ఎల్లారెడ్డి , సెప్టెంబర్ 25(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర భక్తిశ్రద్ధలు, డప్పులు, డోలు వాయిద్యాలు, సంప్రదాయ నృత్యాల సమాహార అంబరాన్నంటే వైభవంగా కొనసాగింది గణనాథుడి శోభాయాత్రను తిలకించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తి, ఆనందోత్సాహాలతో పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. నిమజ్జన కార్యక్రమాన్ని సీఐ రాజారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. అంతేకాకుండా స్వయంగా నిమజ్జన పరిస్థితులను పరిశీలిస్తూ, భద్రతా ఏర్పాట్లను అధికారులు, సిబ్బందికి, గణేష్ మండపాల నిర్వాహకులకు ఉత్సాహాన్ని నింపారు. శోభాయాత్ర సజావుగా సాగేందుకు క్షేత్రస్థాయిలో అధికారులకు అనవసరమైన సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగుతుండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## గూడెంలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ

-మొదటిపేజీ తరువాయి

పథకాల ప్రయోజనాలను రైతులకు మరింత సులభంగా అందించేందుకు ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈఓ ప్రతిమ మాట్లాడుతూ గ్రామంలోని రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు తమకు సంబంధించిన భూమి, సాగు వివరాలను సక్రమంగా అందించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. భవిష్యత్‌లో రైతులకు సంబంధించిన వివిధ ప్రభుత్వ సేవలు, వ్యవసాయ పథకాల అమలులో ఈ వివరాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

**క్షేత్రస్థాయిలో డిజిటల్ క్రాప్ సర్వే పరిశీలన**

అనంతరం గూడెం గ్రామంలో క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియను ఏఈఓ ప్రతిమ పరిశీలించారు. సర్వేయర్ ద్వారా సర్వే నంబర్ల వారీగా రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను నమోదు చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ సర్వేయర్లకు అందుబాటులో ఉండి తమ పొలాల సర్వే నంబర్లు, ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. పంటల సాగు వివరాల నమోదు ప్రక్రియలో రైతులు సహకరించాలని, తమ భూమికి సంబంధించిన సరైన సమాచారాన్ని సర్వేయర్లకు అందించాలని ఏఈఓ ప్రతిమ కోరారు. డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదు చేసే వివరాలు వ్యవసాయ శాఖకు ఎంతో కీలకమని, అందువల్ల రైతులు ఎలాంటి వివరాలు తప్పుగా నమోదు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్ భాను, గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్, ఉప సర్పంచ్ అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ జిల్లా స్థాయి సమన్వయ కమిటీకి వడ్ల శివరాం శ్రీను ఎంపిక



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** సమాచార హక్కు చట్టం-2005 అమలు, ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో కామారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఆర్టీఐ సమన్వయ కమిటీకి బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన ఆర్టీఐ కార్యకర్త వడ్ల శివరాం శ్రీను ఎంపికయ్యారు. ఆయన పేరును జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సభ్యుడిగా బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి లేఖ నం. ఖీ/2093/2026 ద్వారా జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు పంపారు. వడ్ల శివరాం శ్రీను గత నాలుగేళ్లుగా సమాచార హక్కు చట్టం రంగంలో పనిచేస్తూ ప్రజలకు ఆర్టీఐ చట్టం ద్వారా తమ హక్కులను తెలుసుకునేలా అవగాహన కల్పిస్తున్నారని ప్రతిపాదనలో పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి చేతుల మీదుగా వడ్ల శివరాం శ్రీనుకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టం-2005 సమర్థవంతంగా అమలయ్యేలా సమన్వయ కమిటీ తన వంతు కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్న సమాచారాన్ని చట్టబద్ధంగా పొందే విధానంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు కృషి చేస్తానని వడ్ల శివరాం శ్రీను పేర్కొన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఆర్టీఐ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చట్టపరమైన సమాచారాన్ని అందించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. తనను జిల్లా స్థాయి సమన్వయ కమిటీకి ఎంపిక చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తనకు పూర్తి స్థాయిలో సహకారం అందించిన తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్, సెకండ్ క్లాస్ మాజీ న్యాయమూర్తి ఎం.ఎ. సలీంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ సమాచార హక్కు చట్టం అమలు కోసం కృషి చేస్తానని వడ్ల శివరాం శ్రీను తెలిపారు.

## విద్యార్థిని హేమ చంద్రిక చికిత్సకు రూ.67 వేల ఆర్థిక సహాయం



**దోమకొండ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** దోమకొండ గురుకుల బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న గడ్డం హేమ చంద్రికకు చికిత్స నిమిత్తం రూ.67 వేల ఆర్థిక సహాయం అందించారు. సెప్టెంబర్ 19న పాఠశాల హాస్టల్‌లో బెడ్‌పై నుంచి కిందకు దిగే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడిన హేమ చంద్రికకు తలకు తీవ్ర గాయం కావడంతో వెంటనే నిజామాబాద్‌లోని వెల్నెస్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. విషయం తెలుసుకున్న టి జి పి ఏ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు దుబ్బాక శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అట్కారి బబ్లు దోమకొండ గురుకుల బాలికల హాస్టల్‌ను సందర్శించి విద్యార్థిని పరిస్థితి, కుటుంబ సభ్యుల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థిని చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు సంబంధిత సంఘాల నాయకులను కలిసి విషయాన్ని వివరించారు. ఈ క్రమంలో ఎస్ సి/ఎస్ టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్‌ను, అంబేద్కర్ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కొత్తోల్ల గంగారాంను కలిసి హేమ చంద్రికకు అవసరమైన వైద్య సహాయం, ఆర్థిక సహకారం అందించాలని కోరారు. స్పందించిన ఎస్ సి/ఎస్ టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్ విద్యార్థిని చికిత్సకు తమ సంఘం తరపున రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే చికిత్సకు సంబంధించిన అవసరాలు, ప్రభుత్వపరంగా అందాల్సిన సహాయం విషయంలో ఉన్నతాధికారులను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 25న నిజామాబాద్ ఖలీల్‌వాడిలోని వెల్నెస్ ఆసుపత్రికి వెళ్లిన ఎస్ సీ/ఎస్ టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్, హేమ చంద్రిక తల్లి గడ్డం శ్రీలతకు రూ.67,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఇదిలా ఉండగా, టి జి పి ఏ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు దుబ్బాక శంకర్, దోమకొండ హాస్టల్ పేరెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్ అట్కారి బబ్లు (తాడ్వాయి పేరెంట్) గత రెండు మూడు రోజులుగా హేమ చంద్రిక ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వివిధ సంఘాల నాయకులను కలిసి విద్యార్థినికి అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తున్నారు. హేమ చంద్రిక చికిత్సకు ఆర్థిక సహాయం అందించిన ఎస్ సి /ఎస్ టి ఉపాధ్యాయ సంఘం నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, ఇతర సంఘాల ప్రతినిధులకు విద్యార్థిని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో అండగా నిలిచి చికిత్సకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థిని హేమ చంద్రిక త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి పాఠశాలకు రావాలని పలువురు ఆకాంక్షించారు.

# కామారెడ్డి క్రీడా రంగానికి మరో ఘనత

**తెలంగాణ అండర్-23 క్రికెట్ జట్టుకు రాహుల్ యాదవ్ ఎంపిక**

**కౌన్సిలర్ కాసర్ల మాధవి--రవీందర్ దంపతుల ఘన సన్మానం**



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** కామారెడ్డి తెలంగాణ స్టేట్ అండర్-23 క్రికెట్ జట్టుకు ఎంపికైన కామారెడ్డికి చెందిన ధనగర రాహుల్ యాదవ్‌ను కామారెడ్డి మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మాధవి, రవీందర్ దంపతులు ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ జట్టులో చోటు సంపాదించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ రాహుల్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాసర్ల మాధవి--రవీందర్ మాట్లాడుతూ.. రాహుల్ యాదవ్ తన ప్రతిభ, క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతో తెలంగాణ అండర్-23 క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం కామారెడ్డి జిల్లాకు గర్వకారణమన్నారు. చిన్ననాటి నుంచే క్రికెట్‌పై ఆసక్తి పెంచుకుని కష్టపడి సాధన చేయడం వల్లే రాష్ట్ర స్థాయి జట్టులో స్థానం సంపాదించగలిగాడని పేర్కొన్నారు. రాహుల్ యాదవ్ రాబోయే రోజుల్లో మరింత కష్టపడి ఆడి జాతీయ స్థాయి క్రికెట్‌లోకి అడుగుపెట్టాలని వారు ఆకాంక్షించారు. దేశ స్థాయిలో ప్రతిభ కనబరిచి తెలంగాణకు, కామారెడ్డికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. యువత క్రీడా రంగంలో రాణించేందుకు క్రమశిక్షణతో పాటు నిరంతర సాధన, పట్టుదల, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని తెలిపారు. రాహుల్ యాదవ్ తన ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం రాహుల్ యాదవ్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా క్రికెట్ జట్టు సభ్యులు, క్రీడాభిమానులు రాహుల్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైన రాహుల్ యాదవ్ భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని వారు కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో క్రికెట్ టీం కెప్టెన్ పృథ్వీరాజ్, రామ్ యాదవ్, తిలక్, వెంకట రమణ, శ్రీను, కార్తీక్, నరేష్, నవీన్, మనోహర్ యాదవ్, రావుల్ యాదవ్, సాయి పవన్, సంపత్, అబ్దుల్ మాలిక్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శబ్దిపూర్‌లో ఘనంగా వినాయక నిమజ్జనం



**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 25 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం శబ్దిపూర్ గ్రామంలో వినాయక నిమజ్జన వేడుకలను శుక్రవారం గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గత 14 రోజులుగా ప్రత్యేక పూజలు, అభిషేకాలతో కొలువుదీరిన గణనాథుడిని నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గంగమ్మ ఒడికి చేర్చారు. ఈ సందర్భంగా గ్రామంలో వినాయకుడి శోభాయాత్రను వైభవంగా నిర్వహించారు. యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా శోభాయాత్రలో పాల్గొన్నారు. భక్తుల జైజై నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమం అనంతరం గ్రామంలో విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను గ్రామస్థులు సన్మానించారు. శాంతియుతంగా నిమజ్జన కార్యక్రమం జరిగేలా సహకరించిన పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రేకులపల్లి పద్మ, గ్రామ కార్యదర్శి లింగం, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు

**ఇస్రోజీవాడిలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం**

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామ ప్రజలు.. పాలకవర్గ సభ్యులు**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. గత పది, పదకొండు రోజులుగా గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో శుక్రవారం వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిమజ్జనాన్ని పురస్కరించుకొని వినాయక విగ్రహాన్ని పూలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి గ్రామ ప్రధాన వీధుల గుండా ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. యువత డప్పుల మోతలు, నృత్యాలతో సందడి చేయగా, మహిళలు, చిన్నారులు, వృద్ధులు సైతం పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొన్నారు. గణనాథుడి జయజయధ్వానాలతో గ్రామంలోని ప్రధాన వీధులు మార్మోగాయి. భక్తుల ఉత్సాహంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశానికి వినాయక విగ్రహాన్ని తీసుకెళ్లి సంప్రదాయబద్ధంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో పది రోజులుగా భక్తుల పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా గ్రామంలో పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు.
నిమజ్జన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. దీంతో ఇస్రోజీవాడిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

# గంగమ్మ ఒడికి చేరిన గణనాథుడు

**ఇస్రోజీవాడిలో ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం**

**భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామ ప్రజలు.. పాలకవర్గ సభ్యులు**



**కామారెడ్డి టౌన్, సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. గత పది, పదకొండు రోజులుగా గ్రామంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తూ భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో శుక్రవారం వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిమజ్జనాన్ని పురస్కరించుకొని వినాయక విగ్రహాన్ని పూలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించి గ్రామ ప్రధాన వీధుల గుండా ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. యువత డప్పుల మోతలు, నృత్యాలతో సందడి చేయగా, మహిళలు, చిన్నారులు, వృద్ధులు సైతం పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొన్నారు. గణనాథుడి జయజయధ్వానాలతో గ్రామంలోని ప్రధాన వీధులు మార్మోగాయి. భక్తుల ఉత్సాహంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నిమజ్జన ప్రదేశానికి వినాయక విగ్రహాన్ని తీసుకెళ్లి సంప్రదాయబద్ధంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో పది రోజులుగా భక్తుల పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. గ్రామ , ఉప సర్పంచ్ సిద్ధం స్వామి ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలంతా ఐకమత్యంతో, భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. గణనాథుడి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం ఇదే విధంగా గ్రామంలో పండుగలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కోరారు. నిమజ్జన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, యువకులు, మహిళలు, భక్తులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించారు. దీంతో ఇస్రోజీవాడిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

## రుద్రవరంలో ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు.

**రుద్రవరం.** మండల కేంద్రం రుద్రవరంలోని 2వ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం అంగన్వాడి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ ఐసిడిఎస్ సిడిపిఓ తేజస్విరి మాట్లాడుతూఅంగన్వాడి కేంద్రాలలో తల్లులకు ఇచ్చే ఆహారంలో పోషక పదార్థాలు ఉంటాయని అన్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వ తేదీ వరకు నిర్వహించే అంగనవాడి ఉత్సవాల భాగంగాఅంగన్వాడీలో చేసే సేవల గురించి తల్లులు పిల్లలు తినే పోషక ఆహారం గురించి అందులో ప్రోటీన్స్ ఐరన్ ఉండే ఆహార పదార్థాల గురించి తల్లులకు వివరించారు. అనంతరం ఆటల పోటీలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి తల్లులకు సన్మానం చేయడం జరిగిందన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్న ఆహార పదార్థాల గురించి కిట్ల గురించి తల్లులు అంగన్వాడి సెంటర్లో పొందుతున్న సేవలు గురించి తల్లులు వారి అభిప్రాయాలను వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రసీదా బేగం, హెల్త్ సిబ్బంది, ఆయా కేంద్రాల టీచర్లు ఆయాలు తల్లులు పాల్గొన్నారు.

## పోషణే లక్ష్యంగా... సేవే సంకల్పంగా..

## మండల వ్యాప్తంగా అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలు

**అంగన్వాడి కేంద్రాలలో సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహణ.**

**తుగ్గలి** జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గౌరవ డైరెక్టర్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సేవా సంకల్ప అభియాన్ కింద అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలను అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని అంగన్వాడీ కేంద్రం 2 నందు గర్భవతులు,బాలింతలు, హక్కుదారులకు పోషణ ఆరోగ్యం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బాలింతలు,గర్భవతులు తీసుకోవలసిన పోషకాహారాల గురించి,వారి కొరకు అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్న పోషక పదార్థాల గురించి వివరించారు. అదేవిధంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు.అదేవిధంగా మోడీ 25 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న,ఓబీసీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాంపల్లి రంగయ్య లు అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్న పథకాల గురించి వారు వివరిం చారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, రంజాని,జయలక్ష్మి, కాంతమ్మ, మహిళా పోలీస్ లక్ష్మి,ఏఎన్ఎం పద్మావతి,అంగన్వాడి ఆయా భాగ్యమ్మ,ఆశా వర్కర్లు షకీనా, నాగమణి,ఆనందమ్మ,ఎస్తేరమ్మ, గర్భవతులు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఆల్బెండజోల్ దోహదం చేస్తాయి..

**డాక్టర్ నాగశ్రీజా రెడ్డి.**

**రుద్రవరం.** చిన్న పిల్లలు మరియు కిషోర బాలల కడుపులో చేరిన నులిపురుగుల వలన పిల్లలలో తీవ్రరక్తహీనత పోషకాహార లోపాలు ఏర్పడి వారి శారీరక మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఆల్బెండజోల్ మాత్రలు దోహదం చేస్తాయని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగశ్రీజారెడ్డి , డాక్టర్,ధరణి కుమార్ అన్నారు.శుక్రవారం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు కిశోర బాలలు తరుచు కడుపులో నులిపురుగుల వలన బాధపడుతుంటారని దీని నివారణ కొరకు ప్రతి 6 నెలలకు ఒక సారి ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్ర వేసుకోవలసి ఉంటుందని అన్నారు. నులిపురుగుల భారిన పడకుండా ఉండాలంటే పిల్లలు పరిసరాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ చేతి గోళు చిన్నవిగా కట్ చేసుకోవాలని, ఆహారం తీసుకోవడానికి ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత శుభ్రంగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయారాదన్నారు. బయట తిరిగేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించాలన్నారు. కూరగాయలు పళ్ళను శుభ్రమైన నీటితో కడిగి ఉపయోగించాలన్నారు. అలాగే ఆలమూరు ప్రాథమికఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న పాఠశాలలు అంగన్వాడీ

# చిన్నమల్లారెడ్డి పాఠశాల విద్యార్థులకు కంటి పరీక్షలు

**పలువురికి దృష్టిలోపాలు గుర్తింపు.. కంటి ఆరోగ్యంపై అవగాహన**




**కామారెడ్డి టౌన్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రాన్రా) విద్యార్థులకు శుక్రవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూచనల మేరకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, =దీూఖ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రత్యేకంగా కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, వారి దృష్టి సామర్థ్యాన్ని పరిశీలించారు. పరీక్షల్లో పలువురు విద్యార్థులకు దృష్టి లోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు వైద్యాధికారులు తెలిపారు. అవసరమైన విద్యార్థులు క్రమం తప్పకుండా కళ్లద్దాలు వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా వీ.ూ. డాక్టర్ సంతోష్, ఆప్తాల్మిక్ అధికారి రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులు కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కళ్లకు అవసరమైన పోషకాలు అందేలా పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు వంటి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అలాగే టీవీ, మొబైల్ ఫోన్లను ఎక్కువసేపు చూడటం వల్ల కళ్లపై ఒత్తిడి పడే అవకాశం ఉందని, విద్యార్థులు మొబైల్ ఫోన్లు, టీవీల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. చదువుకునే సమయంలో సరైన వెలుతురు ఉండేలా చూసుకోవడంతో పాటు, కళ్లకు తగిన విశ్రాంతి ఇవ్వాలని తెలిపారు. విద్యార్థుల్లో చిన్న వయసులోనే దృష్టి లోపాలను గుర్తించి, అవసరమైన వారికి వైద్య సలహాలు, కళ్లద్దాలు అందించడం ద్వారా వారి చదువుకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడడమే ఈ కంటి పరీక్షల ప్రధాన ఉద్దేశమని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. పాఠశాలలో నిర్వహించిన కంటి పరీక్షల కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# తడి హిప్పర్గ ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికిన భక్తులు**

**పోలీసుల పటిష్ట బందోబస్తు.. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా ముగింపు**




**మద్నూర్ సెప్టెంబర్ 25 (ప్రజాజ్యోతి )** మద్నూర్ మండలం తడి హిప్పర్గ గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోని వివిధ గణేష్ మండళ్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాలను భక్తులు ఊరేగింపుగా తీసుకెళ్లి తడి హిప్పర్గ పెద్ద చెరువులో నిమజ్జనం చేశారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యువకులు, భక్తులు ఉత్సాహంగా నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్నారు. డప్పులు, భక్తి గీతాలు, జై గణేశ్ నినాదాలతో గ్రామంలో సందడి నెలకొంది. మహిళలు, చిన్నారులు సైతం పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథునికి ఘనంగా వీడ్కోలు పలికారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. చెరువు వద్ద భక్తులకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నారు. మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు సమన్వయంతో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగియడంతో గ్రామ ప్రజలు, గణేష్ మండలి సభ్యులు, పోలీసు సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండళ్ల నిర్వాహకులు, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉగ్రవాయిలో వృద్ధాశ్రమంలో కంటి వైద్య శిబిరం

**వృద్ధులకు కంటి పరీక్షలు..**

**అవసరమైన వారికి అద్దాల వినియోగంపై సూచనలు**




**కామారెడ్డి, టౌన్ సెప్టెంబర్ 25 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలోని వృద్ధాశ్రమంలో శుక్రవారం కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో వృద్ధులకు ప్రత్యేకంగా కంటి పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆప్తాల్మిక్ అధికారి రవీందర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్ మాట్లాడుతూ వృద్ధాప్యంలో కంటి సంబంధిత సమస్యలు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు ఆటో రిఫ్రెక్టర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి, వారి దృష్టి సామర్థ్యాన్ని పరిశీలించారు. పరీక్షల్లో దృష్టి లోపాలు ఉన్నట్లు గుర్తించిన వృద్ధులకు అవసరమైన మేరకు కళ్లద్దాలు వినియోగించాలని వైద్యులు సూచించారు. కంటి సమస్యలు తీవ్రంగా ఉన్నవారిని మరింత మెరుగైన వైద్య చికిత్సలు, తదుపరి పరీక్షల కోసం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి సిఫార్సు చేసినట్లు తెలిపారు. వృద్ధుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. వృద్ధాశ్రమంలోని పలువురు వృద్ధులు కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు. శిబిరం సందర్భంగా వైద్య సిబ్బంది వృద్ధులకు కంటి సంరక్షణపై పలు సూచనలు, సలహాలు అందించారు.



# నవంబర్ 20న గ్రాండ్‌గా వస్తున్న 'రాయవలస'..

## రాధిక జయంతి దర్శకత్వంలో యాక్షన్ ధమాకా!

హీరోగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకునేందుకు సిద్ధమవుతున్న నూతన నటుడు కార్తిక్ జయంతి కథానాయకుడిగా పరిచయమవుతున్న తాజా చిత్రం "రాయవలస". పూర్తిస్థాయి యాక్షన్, పవర్‌ఫుల్ ఎమోషన్స్ కలగలిపిన మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు రాధిక జయంతి దర్శకత్వం వహిస్తున్నారు. ఘుఎంబచీ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రముఖ నిర్మాత గోపీ కృష్ణ జె ఈ చిత్రాన్ని అత్యంత భారీ నిర్మాణ విలువలతో నిర్మించారు. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా టీజర్‌కు విశేష స్పందన లభించడమే కాకుండా, చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది. డెబ్యూ నటుడైనప్పటికీ కార్తిక్ జయంతి తన ఇంటెన్స్ లుక్, పవర్‌ఫుల్ బాడీ లాంగ్వేజ్‌తో సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ క్రమంలో మేకర్స్ తాజాగా ఈ చిత్ర విడుదల తేదీని అధికారికంగా ప్రకటిస్తూ పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. రాబోయే నవంబర్ 20వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు వెల్లడించారు. ఇక తాజాగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్‌లో హీరో కార్తిక్ జయంతి చేతిలో త్రిశూలం పట్టుకుని, అమ్మవారి విగ్రహం ముందు అత్యంత పవర్‌ఫుల్ భావోద్వేగంతో నిలబడి ఉన్న తీరు సినిమాలోని యాక్షన్ డెప్త్‌ను, రౌద్రాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ చిత్రంలో కార్తిక్ సరసన శ్రీష నులు కథానాయికగా నటిస్తుండగా, రాఖీ ఎ ఈ కథకు ఆకర్షణీయమైన మాటలు, కథనాన్ని అందించారు. సీనియర్ నటీనటులైన అన్నపూర్ణమ్మ, అనిత చౌదరి, జయప్రకాశ్, రవి వర్మ, కాశీ విశ్వనాథ్‌లతో పాటు ప్రముఖ నటులు త్రినాధ్ రావు, సుహాస్, కంచరపాలెం రాజు వంటి దిగ్గజ తారాగణం ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాకు ప్రధాన బలంగా మ్యూజిక్ డైరెక్టర్ అర్జున్ బాలా స్వరపరిచిన సంగీతం నిలవనుంది. పూర్ణ చారి, కార్తిక్ జయంతి, తరుణ్ సైదులు రాసిన సాహిత్యాన్ని ప్రముఖ గాయకులు రాహుల్ సిప్లిగంజ్, ధనుంజయ్, రోహిత్ పరిటాల, రమ్య బెహరా, సాహితి చాగంటి, సౌజన్య భగవతుల, వాగ్దేవి, అర్జున్, మరియు కార్తిక్ జయంతి ఆలపించడం విశేషం. ఈ చిత్రానికి వీఆర్‌కే నాయుడు (కిట్టు) ఛాయాగ్రహణం అందించగా, ప్రముఖ ఎడిటర్ గ్యారీ బిహెచ్ కూర్పు బాధ్యతలు నిర్వహించారు. మల్లేశ్ షాలియోన్ యాక్షన్ కొరియోగ్రఫీ, రాజ్ పైడే నృత్య రీతులు సమకూర్చగా, తేజస్వి సజ్జా పీఆర్వోగా వ్యవహరిస్తున్నారు. పక్కా యాక్షన్, మెలోడీ, భావోద్వేగాలు కలగలిపిన కంప్లీట్ మాస్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రం నవంబర్ 20న ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

# 'పార్కింగ్' దర్శకుడితో శివకార్తికేయన్ కొత్త సినిమా.. పూజా కార్యక్రమాలతో లాంచ్!




కోలీవుడ్ టాలెంటెడ్ హీరో శివకార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న తాజా సినిమా 'ఎస్కే27' అధికారికంగా ప్రారంభమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సత్యజ్యోతి ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. విమర్శకుల ప్రశంసలు పొందిన 'పార్కింగ్' చిత్రంతో జాతీయ అవార్డును గెలుచుకున్న టాలెంటెడ్ డైరెక్టర్ రామ్‌కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ప్రొడక్షన్ పనులు గ్రాండ్‌గా మొదలయ్యాయి. ఈ చిత్రంలో శివకార్తికేయన్ సరసన కయాదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, యువ సంగీత సంచలనం సాయి అభ్యాంకర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నట్లు సమాచారం. పర్ఫెక్ట్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్‌పై కోలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. శివకార్తికేయన్ తన తదుపరి సినిమాలతో పాటు ఈ 'ఎస్కే27' షూటింగ్ షెడ్యూల్స్‌ను కూడా బ్యాలెన్స్ చేయనున్నారు.

# విజయదశమికే రణబాలి.. రిలీజ్‌పై క్లారిటీ




టాలీవుడ్ హీరో విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటిస్తోన్న చిత్రం 'రణబాలి'. రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ మూవీ అక్టోబర్ 16 విడుదల కానుంది. ఇప్పుడికే విడుదలైన టీజర్ ఏందయ్యా సామీ ఫుల్ సాంగ్ ఆడియన్స్‌ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రాన్ని 1854 నుంచి 1878 మధ్యకాలంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందించారు. దసరా బరిలో నిలిచిన ఈ మూవీ రిలీజ్ డేట్‌పై మైత్రి మూవీ మేకర్స్ మరోసారి క్లారిటీ ఇచ్చారు. అక్టోబర్ 16న రణబాలి గ్రాండ్ రిలీజ్ కానుందని ప్రత్యేక పోస్టర్ పంచుకున్నారు. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ తిలకం పెట్టుకుని కనిపించారు. ఈ లేటేస్ట్ పోస్టర్ విజయ్ అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటోంది. కాగా.. ఈ సినిమాకు ఈ అజయ్, అతుల్ సంగీతమందించారు

# సందీప్ కిషన్ సిగ్మా.. ఐటమ్ సాంగ్ రిలీజ్



సందీప్ కిషన్ హీరోగా, ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించిన చిత్రం సిగ్మా. ఈ మూవీలో విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ సుభాస్కరన్ నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన సినిమా గాంధీ జయంతి రోజున థియేటర్లలో సందడి చేయనుంది. ఇటీవలే సిగ్మా ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. తాజాగా ఈ మూవీ నుంచి సులోచన అంటూ సాగే క్రేజీ సాంగ్ రిలీజ్ చేశారు. ఈ పాటకు కృష్ణ చైతన్య లిరిక్స్ అందించగా.. శృతి రంజని ఆలపించారు. ఈ పాటను మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ఎస్ తమన్ సంగీతమందించారు. . ప్రముఖ నిర్మాణ, డిస్ట్రిబ్యూషన్ సంస్థ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్ ఈ చిత్రాన్ని కోస్తాంధ్ర, తెలంగాణలో విడుదల చేయనుండగా.. ఎన్ వీఆర్ సినిమా సీడెడ్‌లో రిలీజ్ చేస్తోంది. కాగా.. ఈ చిత్రంలో రాజు సుందరం, సంపత్ రాజ్, శివ్ పండిట్, అంబు దాసన్, యోగ్ జాపీ కీలక పాత్రలు పోషించారు.

# అందం, టాలెంట్ ఉన్నా అదృష్టం కలిసిరావడం లేదు.. కాయాదు లోహర్‌కు వరుసగా మూడో షాక్?

చిత్ర పరిశ్రమలో అందం, అభినయం ఉన్నప్పటికీ సరైన విజయాలు దక్కాలంటే కొంత అదృష్టం కూడా కలిసి రావాల్సిందే. వరుసగా అవకాశాలు వస్తున్నా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోతే హీరోయిన్ల కెరీర్‌పై ఆ ప్రభావం పడుతుంది. ప్రస్తుతం యువ కథానాయిక కాయాదు లోహర్ కెరీర్ పరిస్థితి కూడా ఇలాంటి దశలోనే ఉందనే చర్చ టాలీవుడ్‌లో జరుగుతోంది. అస్సాంలో జన్మించిన కాయాదు లోహర్ పుణెలో చదువుకున్నారు. 2021లో విడుదలైన కన్నడ చిత్రం 'ముగిల్‌పేట'తో హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమైన ఆమె.. ఆ తర్వాత మలయాళంతో పాటు తెలుగు సినిమాల్లోనూ అవకాశాలు అందుకున్నారు. తెలుగులో శ్రీ విష్ణు హీరోగా నటించిన 'అల్లూరి' సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. అయితే భారీ అంచనాలతో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. సినిమాలో కయాదు తన అందం, నటనతో ఆకట్టుకున్నప్పటికీ.. ఆ సినిమా తర్వాత ఆమెకు వరుసగా పెద్ద అవకాశాలు దక్కలేదు. కొంత విరామం తర్వాత విశ్వక్ సేన్, అనుదీప్ కేవీ కాంబినేషన్‌లో వచ్చిన 'ఫంకీ'లో నటించారు. ఇందులో సినీ నిర్మాణ కుటుంబానికి చెందిన యువతిగా, తండ్రి బాధ్యతలను తీసుకుని స్వయంగా సినిమా నిర్మాణంలోకి అడుగుపెట్టే పాత్రలో కనిపించారు. కథలో సినీ నేపథ్యం ఉండటంతో పాటు నటనకు అవకాశం ఉన్న పాత్ర అయినప్పటికీ.. ఆ సినిమా కూడా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది. దీంతో తెలుగులో కాయాదు నటించిన తొలి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద విజయాన్ని అందుకోలేకపోయాయి. అయితే ఆ పరాజయాలతో కయాదు వెనక్కి తగ్గలేదు. ఏకంగా నాని, శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది ప్యారడైజ్'లో అవకాశం దక్కించుకున్నారు. దీంతో ఈ సినిమా తన కెరీర్‌కు మంచి మలుపు అవుతుందని అభిమానులు, సినీ వర్గాలు భావించాయి. కానీ సినిమా విడుదలైన తర్వాత ఆమె పాత్రపై మాత్రం భిన్నమైన చర్చ మొదలైంది. 'ది ప్యారడైజ్'లో కాయాదు సుబ్బు అనే యువతి పాత్రలో కనిపించారు. సినిమాల్లో హీరోయిన్ కావాలనే కలతో మద్రాస్ వెళ్లే ఆమెకు ఆశించిన అవకాశాలు దక్కవు. మరోవైపు తండ్రి చేసిన అప్పుల కారణంగా కుటుంబం ఎదుర్కొంటున్న పరిస్థితులు ఆమె జీవితాన్ని మరో మలుపు తిప్పుతాయి. తండ్రి పరువు నిలబెట్టేందుకు డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో బీ గ్రేడ్ చిత్రాల్లో నటించే పరిస్థితికి ఆమె పాత్ర చేరుతుంది. అయితే ఈ పాత్రను తెరపై చూపించిన విధానంపైనే ప్రేక్షకుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని సన్నివేశాల్లో గ్లామర్‌ను ఎక్కువగా చూపించడం, తల్లి పాత్రతో కలిసి చిత్రీకరించిన సన్నివేశాలు, పాత్రలోని భావోద్వేగం కంటే కొన్ని వివాదాస్పద అంశాలే ఎక్కువగా చర్చకు రావడం వంటి విషయాలను నెటిజన్లు ప్రస్తావిస్తున్నారు. దీంతో కథలో కీలకమైన పాత్ర అయినప్పటికీ.. కాయాదు పాత్రకు ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా సినిమా విజయం సాధించకపోయినా నటీనటుల పాత్రలకు మంచి పేరు వస్తే వారికి తదుపరి అవకాశాలు లభించే అవకాశం ఉంటుంది. కానీ 'ది ప్యారడైజ్' విషయంలో కాయాదు పాత్రపై ప్రశంసల కంటే విమర్శలే ఎక్కువగా కనిపించడం ఆమె అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. ఇప్పటికే వరుసగా రెండు తెలుగు సినిమాలు ఆశించిన విజయాన్ని అందుకోకపోగా.. మూడో చిత్రంగా వచ్చిన 'ది ప్యారడైజ్'లోనూ పాత్రపై విమర్శలు రావడంతో కయాదు తదుపరి అడుగులపై ఆసక్తి నెలకొంది. అందం, ప్రతిభ ఉన్న ఈ యువ కథానాయికకు సరైన కథ, బలమైన పాత్ర లభిస్తే తనను తాను నిరూపించుకునే అవకాశం ఉంటుంది. ఇకపై ఆమె ఎలాంటి కథలను ఎంచుకుంటారు? ఎలాంటి పాత్రలతో ప్రేక్షకుల ముందుకు వస్తారు? అనేది ఆమె కెరీర్‌లో కీలకంగా మారనుంది.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967